ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 13 జూన్ , 2025 | పేజీలు : 06

## కెక్కిరేణి శివకుమార్ గౌడ్ మృతి పట్ల పలువురు సంతాపం

**ప్రజాపక్షం/సూర్యాపేట** : ఉమ్మడి నల్లగొండ జిల్లా గీత పనివారల సంఘం నాయకులు కెక్కిరేణి సైదులు మనవడు కెక్కిరేణి శివ కుమార్ గౌడ్ అనారోగ్యంతో మరణించారు.ఆయన తండ్రి సూర్యాపేట మాజీ కౌన్సిలర్ కెక్కిరేణి సత్యనారాయణ. శివకుమార్ గౌడ్ అంత్యక్రియలు గురువారం సూర్యాపేటలో జరిగాయి. అంతకుముందు ఆయన భౌతికకాయానికి సూర్యాపేట జిల్లా గీత పనివారల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ దోరపెల్లి శంకర్, గీత పని వారాల నాయకులు అనంతుల చిన్న జానయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెక్కిరేణి శివకుమార్ మృతి పట్ల గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, నాయకులు కె వి ఎల్ ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి తాత కెక్కిరేణి సైదులు గీత పనివారల సంఘంలో క్రియాశీలక పాత్ర వహించి బొమ్మగాని వెంకటయ్య సహచరుడుగా ఆయన నాయకత్వంలో పని చేసారని గుర్తు చేశారు. వారి కుటుంబం అంతా గీత పని వారల సంఘం ఉద్యమంలో మమేకమైందన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం...

### వ్యక్తి అరెస్ట్, రిమాండ్ : రూ. 8 లక్షల రికవరీ....

### విలేకరుల సమావేశంలో ఎఎస్‌పి మౌనిక వివరాలు వెల్లడి

**ప్రజాపక్షం/దేవరకొండ** : ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎఎస్‌పి మౌనిక తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన మాదిన్నె కృష్ణ అనే వ్యక్తం స్వగ్రామంలోనే తన భార్యతో కలిసి టైలరింగ్ చేసుకుంటూ జీవిస్తున్నాడు. టైలరింగ్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో స్వంత గ్రామంలో కొంత మందితో కలిసి చిట్టి పాటలు పెట్టి వసూలైన డబ్బులు ఖర్చు పెట్టుకున్నాడు. అతనికి చిట్టి డబ్బులుచెల్లించిన వారు ఇవ్వమని ఒత్తిడి తీసుకురావడంతో స్వంత గ్రామం నుండి పారిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా ధర్మపురం పట్టణం వైయస్సార్ కాలనీలో 20 సంవత్సరాలుగా నివాసముంటు అక్కడ కూడా మోసాలకు పాల్పడి 2021 సంవత్సరంలో దేవరకొండ పట్టణానికి వచ్చి బిఎన్ఆర్ కాలనీలో నాళ్ల రవి తండ్రి వీరయ్య అనే వ్యక్తి ఇంట్లో కిరాయికి ఉంటూ చుట్టుపక్కల వారితో వేణుగోపాల్ రెడ్డి అనే పేరుతో పరియమయ్యాడు. తాను ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం చేస్తున్నాని ప్రస్తుతం పిఏపల్లి మండలం రంగారెడ్డి గూడెం లో విధులు నిర్వహిస్తున్నాని చెప్పి నమ్మించి 2022లో తాను కిరాయికి ఉండే ఇంటి పక్కల వారు మూడావత్ స్వాతి భర్త మూడావత్ రమేష్, షేక్ సైదా బేగం ఆమె కుమారుడు షేక్ తబ్రేజ్‌లతో పరిచయం పెంచుకొని మీకు ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 17లక్షలు తీసుకొని బాధితులు ఉద్యోగం ఏది అని అడిగినప్పుడల్లా సమయం పడుతుందని మాటలు చెప్పుకుంటూ చివరికి పారిపోయాడు. మోసపోయామని గమనించిన బాధితులు మార్చి 01 2025లో దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది. ఏఎస్పి పర్యావేక్షణలో సిఐ నర్సింహులు ఆధ్వర్యంలో టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో నిందితున్ని చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద నుండి రూ. 8లక్షల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసును చేధించిన సిఐ నర్సింహులు, ఎస్ఐ కోటేష్, పోలీస్ సిబ్బందిని ఏఎస్పి మౌనిక అభినందించారు.






## ప్రభుత్వ విద్య మరింత బలోపేతం

### విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరకొండ** : ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రజా పాలన ప్రధాన కర్తవ్యం అని విద్యార్థులకు ప్రభుత్వం దుస్తులతో పాటు పాఠ్య పుస్తకాలను, నోట్ పుస్తకాలను ఉచితంగా అందించడం జరుగుతుందని దేవరకొండ ఎంఎల్‌ఎ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, యూత్ కాంగ్రెస్ నాయకుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



పట్టణంలోని 10వ వార్డులోని అయ్యప్ప నగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతో ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హునికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎంఎల్‌ఎ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, మాజీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా నల్లమట్టి అక్రమ రవాణా

### నల్లగొండ టూ సూర్యాపేట : పట్టించుకోని అధికారులు





**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** నల్లమట్టి అక్రమ రవాణ జోరుగా సాగుతొంది. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామం నుండి నిత్యం వందలాది వాహనాల్లో సూర్యాపేట జిల్లాకు అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. జిల్లాలోని ఆత్మకూర్ ఎస్, సూర్యాపేటరూరల్, చివ్వెంల మండలాల పరిధిలో ఇటుకల తయారీ కేంద్రాలు భారీగా ఉన్నాయి. దీంతో నల్లమట్టికి డిమాండ్ పెరిగింది. దీనిని అదునుగా చేసుకున్న కొందరు వ్యాపారులు నల్లమట్టి అక్రమ రవాణకు తెరలేపారు. స్థానికంగా నల్లమట్టి లభ్యత లేకపోవడంతో పొరుగుజిల్లా నుండి ఇటుకబట్టీ వ్యాపారులు నల్లమట్టిని కొనుగోలు చేస్తున్నారు. టిప్పర్ నల్ల మట్టి రూ.10వేల నుండి రూ. 12వేల డిమాండ్ పలుకుతోంది. అడ్డు అదుపులేకుండా సాగుతున్నా ఈ నల్లమట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన సంబంధిత మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామం నుండి సూర్యాపేట జిల్లాకు ప్రతినిత్యం వందలాది వాహనాల్లో నల్లమట్టిని అక్రమంగా రవాణ జోరుగా సాగుతొంది. జిల్లాలోని ఆత్మకూర్‌ఎస్, సూర్యాపేటరూరల్, చివ్వెంల మండలాల పరిధిలో ఇటుకల తయారీ కేంద్రాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఈ ఇటుకల తయారీకి నల్లమట్టి ఎంతో అవసరం. ఈ ప్రాంతాలలో నల్లమట్టి కొరత తీవ్రంగా ఉండటం, చెరువులు, కుంటల్లో నీరు అధికంగా ఉండటంతో వ్యాపారులకు ఇబ్బందిగా మారింది. దీంతో ఇటుక బట్టీల వ్యాపారులు ఇతర ప్రాంతాల నుండి నల్లమట్టిని కొనుగోలు చేస్తున్నారు. దీనిని ఆసరగా చేసుకున్న కొందరు వ్యాపారులు నల్లగొండ జిల్లాలోని కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామం నుండి నల్లమట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తూ ఇటుకల వ్యాపారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. దూరానికి అనుగుణంగా టిప్పర్ మట్టి రూ.10వేల నుండి రూ.12 వేల వరకు అమ్ముతున్నారు.

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లి నుండి నిత్యం వందలాది వాహనాలల్లో వ్యాపారులు నల్లమట్టిని అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. మట్టిదందా చేస్తున్న వ్యాపారులు వారు జిల్లాలోని సంబంధిత అధికారులను ముందే ప్రసన్నం చేసుకొని వారు అడిగినంతా డబ్బులు ముట్టజెప్పుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మట్టి అక్రమ రవాణపై వ్యాపారులను ప్రశ్నిస్తే తామేమి మటిని పుక్కెడికి రవాణ చేయడంలేదని, సంబంధిత అధికారులకు అడిగినంతా ఇచ్చి వ్యాపారం చేస్తున్నామని బహిరంగంగా చెబుతున్నారు. మట్టి రవాణా ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి అధికారులు గండిపెట్టి జేబులు నింపుకోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నల్లమట్టి రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## సిసిరోడ్ల ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల పరిధిలోని చిట్టెంపాడు ఇటీవల మంజూరు అయినా సిసి రోడ్లను ప్రారంభించారు. గురువారం చిట్టం పహాడ్ గ్రామంలో 10 లక్షల సిసి రోడ్ల పనులను మహిళ సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ ఆగ్రామంలో సిపిఐ,కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించి అనంతరం ఆమె గ్రామాలలో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం సంతోషకరమన్నారు. ప్రభుత్వాలు గ్రామాలు అభివృద్ధి చేస్తేనే గుర్తింపు ఉంటుందని అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను కేటాయించి పనులను ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుషిపాక సంజీవ, బచ్చనబోయిన శ్రీశైలం, సిపిఐ నాయకులు గిరి స్వామి, కానుగుల మహేష్, బుషిపాక లక్ష్మయ్య,, జంగయ్య, అబ్బన బోయిన రమేష్ పాల్గొన్నారు.

## యూనిఫాం పంపిణీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ నాగేశ్వర్‌రావు యూనిఫాంలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందించే యూనిఫారం, ఉచిత పుస్తకాల పంపిణి, మధ్యాహ్న భోజనంలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సామెతలలో 'హితబోధ శతకం' పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని విద్యానగర్ కాలనీలో వరసిద్ధి వినాయక దేవాలయంలో బాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలలో హితబోధ శతకం పుస్తకాన్ని బుధవారం అష్టవధాని కాటేపల్లి లక్ష్మీ నరసింహామూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామెతలలో పద్యాలనేది ఎవరూ చేపట్టని కొత్త ప్రక్రియ అని, తేలికైన పదాలతో 102 సామెతలలో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాసినట్లు ఉందని తెలిపారు. మృగశిరకార్తె పూర్ణిమలో ఏరువాక సాగుతున్నట్లుగా సామెతలలో హితబోధ శతకం అజరామర కీర్తిని పొందినట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తడకమళ్ల రామచంద్రరావు, తెలంగాణ నాటక సమాజాక సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తి, వారణాసి కోటేశ్వర్‌రావు, శ్రీధరశర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్ల లక్ష్మీ నారాయణశర్మ, లక్ష్మీ నర్సయ్య, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి




**ప్రజాపక్షం/కోదాడ:** ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకరావాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా పాఠశాల విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని రాష్ట్రస్థాయిలో దిబెస్ట్ స్కూల్‌గా నిలపాలని కోరారు. మండల విద్యాధికారి సలీంషరీఫ్ మాట్లాడుతూ ప్రారంభం రోజున నూతన అడ్మిషన్లు చేయడం జరిగిందని, విద్యాభివృద్ధిని ప్రగతిని జిల్లాస్థాయిలో నిలిపిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కేండేయ, ఉపాధ్యాయులు మీనాక్షి, పాండురంగచారి పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందజేత..




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడికి రోటరీ గ్లోబల్ చాంపియన్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూ.52వేలు విలువ కలిగిన ట్రై సైకిల్‌ను అందజేయడం జరిగింది. రోటరీ గ్లోబల్ చాంపియన్స్ హైదరాబాద్ అధ్యక్షులు బి.కె. కర్ణ,కార్యదర్శి టి.శ్రీనివాస్ చార్టర్ ప్రెసిడెంట్ కె. నరసింహా మేధల చొరవతో కీ,శే చెక్క సూర్యనారాయణ జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు చెక్క శంకర్ ఆర్థిక సహకారంతో విక్రయించిన ట్రై సైకిల్‌ను దివ్యాంగుడైన పి.నరసింహాకు గురువారం హుజూర్‌నగర్‌లోని శిరిడిసాయిబాబా మందిరం చైర్మన్ త్రిపురమళ్ళ అంజయ్య,కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు,జాయింట్ సెక్రట్రీ ఆకుల రాముల చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ గ్లోబల్ చాంపియన్స్ హైదరాబాద్ అధ్యక్ష,కార్యవర్గం నిరుపేద దివ్యాంగుడిని గుర్తించి ట్రై సైకిల్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. నాగేందర్,కొత్త శ్రీనివాస్,చేపూరి అనంతరాములు,వై.జోష్,ఎమ్. రాజు,కె. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణ శిబిరం సద్వినియోగపర్చుకోవాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారంలో క్షయ నిర్ధారణ పరీక్షా శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్ నాయక్ కోరారు. గురువారం వేపలసింగారంలో ఏర్పాటు చేసిన క్షయ నిర్ధారణ శిభిరంలో పలువురికి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు రావడం,రాత్రివేళ్ళల్లో జ్వరం రావడం,బరువుతగ్గడం,కల్లెలో రక్తజీరలు కనబడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక క్షయ వాధిగ్రస్తుడు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరకాలానికి 12 నుండి 15 మందికి వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, అందువల్ల వెంటనే ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మ,పిహెచ్ఎన్ నూర్జహాన్‌బేగం,ఎల్‌టి రమేష్,ఇందిరాల రామకృష్ణ,ఉద్దగిరి శ్రీనివాస్,స్వరూప ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ప్రజలకు సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవి బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సూచించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని కెబిఆర్ క్యాంపు కార్యాలయంలో భూపాల్ రెడ్డి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైదిరెడ్డి మున్సిపల్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు అనేక సేవలందించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. ఇంకా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాస రెడ్డి, మారగోని గణేష్,బొజ్జ వెంకన్న, దొడ్డి రమేష్, మెందు చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## గేట్ బహుకరణ

**ప్రజాపక్షం/మునగాల:** దాతల సహకారంతో ఏదైనా అభివృద్ధి చేయవచ్చునని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బెజవాడ సరిత అన్నారు. గురువారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌కు గేట్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం చంద్రారెడ్డి గేట్‌ను స్వయంగా తయారుచేయించి అంగన్‌వాడీ సెంటర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు గడ్డం చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం పోషణ వాటిక కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కను నాటారు. అంగన్‌వాడీ టీచర్లు సుధారాణి, కాలే సునీత, షేక్ షబానా, షేక్ హమీదాబేగం, ఆయాలు ఇందిరమ్మ, యల్లమ్మ, విఓఎ మాదాసు భాగ్యమ్మ, గ్రామపెద్దలు మొలుగూరి వెంకటేశ్వర్లు, బండారు గురవయ్య, రాంబాబు పాల్గొన్నారు.

## శిథిలావస్థ ఇళ్లలో నివసించరాదు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** రానున్న వర్షకాలం దృష్ట్యా శిథిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్దంగా ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివసించాలని, ఆ వెంటనే ఇండ్లను కూల్చివేయాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. గురువారం 11వ వార్డు రాయినిగూడెం లో ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. వీధులలో కుక్కలు సంచరిస్తున్నందున పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పెంపుడు కుక్కలకు టీకాలు వేయించి, మెడకు బెల్టు వేయాలన్నారు. శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్దంగా ఉన్న ఇండ్లకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్, డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారుగండ్ల శ్రీనివాస్, యాదగిరి, శ్వేత, నరేష్, శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరురా ఎంఆర్‌పిఎస్ జెండా దిమ్మెలు



**ప్రజాపక్షం/మునగాల:** జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి గ్రామంలో జెండా దిమ్మెల నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సత్తెమ్మ తల్లి దేవాలయం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, గుడిపాటి పెద్ద కనకయ్య, లంజపల్లి శ్రీను, లంజపల్లి వెంకయ్య, సత్యం, వెంకన్న, వెంకటరాములు, పిచ్చయ్య, లాజర్, తిరపతయ్య, రఘునాథం పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సత్యం

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని దుబ్బ కాల్వ గ్రామానికి చెందిన సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి ముంత సైదులు కొడుకు కూతురుల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమానికి గురువారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,బొల్గూరి నరసింహ,మండల కార్యదర్శి చాపల శ్రీను, సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, బొమ్మరబోయిన లాలు, బండమీది యాదయ్య,ఈదుల కంటి కైలాస్, కాగిత వెంకన్న, కుంభం లక్ష్మారెడ్డి, కురుమూర్తి ముత్తయ్య, బెల్లం శివయ్య పాల్గొన్నారు.

## నక్షదారిని మూసివేశారని రెవెన్యూ సదస్సులో వినతి




**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ రెవిన్యూ సదస్సులో రైతులు నడిచే నక్షదారి ఆక్రమణకు గురైందని డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు రైతులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మర్రిగూడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. దాదాపు ఆనక్షదారి నుండి చాలామంది రైతులు రాత్రింబవళ్లు నడుస్తూ తమ పశువులను, గొర్లను, పొలాలు దున్నేటందుకు ట్రాక్టర్‌లను కూడా తీసుకువెళ్తారు.తుమ్ భాయ్ నుండి రేగుబాయి వరకు( నాంపల్లి రోడ్డు) వరకు మహమూద్ యాసిన్ అలీ బాయి నుండి బైండ్లోని మూల వరకు దారి మొత్తము ఆక్రమణకు గురైందని అన్ని వర్గాల రైతులు ఆ దారి వెంబడి నిత్యము నడిచే వారమని అనేక ఇబ్బందులకు గురవుతున్నందున అధికారులు చర్యలు తీసుకొని నక్షదారిని విడిపించాలని కొరారు. రైతులు గ్యార గోపాల్,పొనుకోటి మహేష్, పి సైదులు, మారెమ్మ, ముత్తమ్మ, బికిషోర్ ఉన్నారు.

## పెంచిన వేతన బకాయిలను చెల్లించడం హర్షణీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాల బకాయిలను చెల్లించడం పట్ల సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాలను అమలు చేయాలని నిరసనలు చేపట్టడంతో ప్రభుత్వం స్పందించి బకాయిలను మంజూరు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతం రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, తేలుకుంట్ల పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన బస్ చార్జీలను వెనక్కి తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను వెనక్కి తీసుకోని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లను అందించాలని ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వంశీ అన్నారు. గురువారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందచేసి ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వేలాదిగా బస్ పాస్‌ల మీద ఆధారపడి పట్టణాలకు వస్తున్నారని అందులో అధికంగా బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు అదనంగా 20శాతం చార్జీలు పెంచడంతో రూ.400 ఉన్న బస్‌చార్జీలు రూ.600కు, మూడు నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800కు పెంచారన్నారు. ప్రభుత్వ చర్యల మూలంగా పెరిగిన చార్జీలు భారంగా మారి పేదలు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెంచిన బస్‌చార్జీలను తగిచాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అజయ్, రవి, శంకర్, అరుణ్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత సూచనలు పాటించాలి




**ప్రజాపక్షం/కోదాడ:** బస్సు డ్రైవర్లు బస్సులు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రత సూచనలు తప్పక పాటించాలని మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలానీ అన్నారు. గురువారం పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహయకులను ఏర్పాటు చేసుకోవాలని, కోదాడ పరిధిలో 220కి పైగా స్కూల్, కళాశాల బస్సులు ఉన్నాయని, అందులో ఇప్పటికే 95శాతం సామర్ధ్య పరీక్షలు చేయించారని, మిగిలిన బస్సులు కూడా పరీక్షలు చేయించుకోవాలన్నారు. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సులో ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులు ఆపాలని, డ్రైవర్లె ఓవర్ చేయకూడదని, పిల్లలను గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలని, బస్సు డ్రైవర్లు మద్యం సేవించటం, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్‌ను తప్పక అందుబాటులో ఉంచాలన్నారు. ఆయన వెంట మోటార్ వెహికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వం 11 ఏళ్లు పూర్తిపై ఫోటో ఎగ్జిబిషన్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారత ప్రధాని గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రావు విగ్రహం వద్ద 11 ఏళ్ల మోడీ పాలన చిత్రపట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి మాజీ ఎమ్మెల్యే పి. ధర్మారావు, భరత్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం చాలా మంచి ఆలోచన అని దీని ద్వారా మోదీ ప్రభుత్వం అందిస్తున్న మంచి సేవలు, పథకాలు గురిచ్చి ప్రజలకు తెలుస్తాయనీ చెప్పారు. కుమ్మరి సంఘం నుండి మట్టితో తయారు చేసిన బాటిల్లు వారికి బహుకరించారు. అనంతరం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కన్వీనర్ పట్నం కపిల్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్, గుంట్ల సత్యం, ప్రవీణ్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేషం, చందుపట్ల వెంకటేశ్వర్లు, కనంటి ధనంజయ్, నర్ల నర్సింగ్ రావు, గూడూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## నూనెగూడెం ఎంపిపిఎస్ పాఠశాల పునఃప్రారంభం



**ప్రజాపక్షం/గుండాల;** గత సంవత్సరం మూతపడిన గుండాల మండల నూనెగూడెం ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ప్రాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా తిరిగి ప్రారంభించడం జరిగింది అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ ఆనందం వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపిఎస్ నూనెగూడెం పాఠశాలలో హెడ్మాస్టర్ పాము స్రవంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెరెంట్స్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో హంగు, ఆర్భాటం, బట్టి చదువులు తప్పా ఏమి ఉండదని తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు సుముఖత చూపడం అభినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో మండల సిఆర్పి లింగయ్య, ఉపాధ్యాయురాలు ఉషాకిరణ్, గ్రామ పెద్దలు రాజు, వివాకర్, కృష్ణవేణి, మత్స్యగిరి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆటపాటలతోనే సృజనాత్మకత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆటపాటల ద్వారానే చిన్నారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజానత్మకతను వెలికి తీయవచ్చని సీడీపీవో మమత అన్నారు. గురువారం అమ్మమాట అంగన్‌వాడి బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని యాద్గార్‌పల్లి అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు నిర్వహించే ప్రీస్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు అన్నిరకాల సదుపాయాలు కలిగి ఉన్నాయని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని పిల్లలకు పుష్పగుచ్చాలు ద్వారా పండుగ వాతావరణంలో సంతోషకరంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమాదేవి, విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.వసంత, కవిత, అంగన్‌వాడి టీచర్లు కె.భాగ్యలక్ష్మి , సత్యలక్ష్మి , జె.లక్ష్మి , నాగూర్‌బి, హెల్పర్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికారు. పాఠశాలలో తరగతి గదులను సందర్శించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రోత్సహిస్తూ మంచి విద్యాబుద్ధులు నేర్పించగలరని ఉపాధ్యాయులకు కోరారు. అదేవిధంగా మొట్టమొదటి రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్‌ని చేతుల మీదగ అందజేశారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామ విద్యార్థులు భువనగిరి మండలంలో మొదటి స్థానం తెచ్చినందుకు విద్యార్థులకు స్కూలు ఉపాధ్యాయులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్‌వాడీ బాట




**ప్రజాపక్షం/మర్రిగూడ:** కొండూరు అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మూడు సంవత్సరములు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రమునకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. తరువాత అంగన్వాడి కేంద్రంలో తయారుచేసిన ఎగ్ బిర్యానీ చిన్నారులకు తల్లులకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అంగన్వాడి సూపర్వైజర్ యశోద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉమారాణి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎం సహసు, అంగన్వాడీ టీచర్లు ఆర్ శోభారాణి,లక్ష్మమ్మ,చిన్నారులు,తల్లులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం కప్పకాముడు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** అడ్డగూడూరు మండలకేంద్రంలో వర్షాలు కురువాలని మహిళలు కప్పకాముడు ఆడారు. పత్తి గింజలు పెట్టి వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# పండుగలా..పాఠశాలల పునః ప్రారంభం

**ప్రజాపక్షం/నిడమనూరు:** వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం పండుగల నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠశాలలను మామిడి తోరణాలతో గాలి బుంగలతో సుందరంగా అలంకరించి విద్యార్థులతో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి మొదటిరోజు ఆట పాటలతో పాఠశాలను ప్రారంభించారు. నిడమనూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి గౌతమ్ అధ్యక్షతన నిర్వహించిన పాఠశాలల పునర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, ఎంఈఓ లావూరి ఎంకన్న అభినందించారు, ఎస్సీ బాలికల వసతి గృహంలో చదువుతూ పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు బి కీర్తికి 3000 రూపాయల నగదు, పి శిరీషలకు 2000 రూపాయల నగదును హాస్టల్ వార్డెన్ కె పార్వతి అందజేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల నేమ్ బోర్డును కొండ దివ్య, వినోద్ దంపతులు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను స్కూల్ డ్రెస్సులను అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎంలావూరి ఎంకన్న, ఉపాధ్యాయులు చంద్రకళ, రామ్మోహన్, రమాదేవి, విజయలక్ష్మి, వెంకన్న, జ్యోతి, మాధవి, సిద్ధిక తదితరులు పాల్గొన్నారు.





## సిపిఐ మండల మహాసభ కరప్రతం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బొమ్మలరామారం సిపిఐ పార్టీ 9వ మండల మహాసభ కరపత్రాన్ని మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. మండల కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శిలు, ప్రజా సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కైరం కొండ ఆనంద్, తుమ్మల జహంగీర్, దార్ల మమత, తుమ్మల జయమ్మ, జ్యోతి, మమత పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా సరస్వతీ విద్యాలయం పాఠశాలలో వేద పండితులు బ్రహ్మశ్రీ మూటకొండూర్ కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని , క్రమశిక్షణ,సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య ,చిన్నారులకు పండ్లు ,పలకలు అందచేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమిరిషెట్టి ఐలయ్య,ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్ష్మి , ఉపేంద్ర, పరకాల నర్సయ్య విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆపన్నహస్తం

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** మండలంలోని చిల్ప కుంట్ల గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన పంతం నవీన్, పంతం మహేష్, పంతం శ్రావణ్ అనే చిన్నారులు ఆనాథలు కావడంతో సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న చార్లెట్ హోం వ్యవస్థాపక అధ్యక్షులు జటోత్ డేవిడ్ రాజు వారికి అపన్నహస్తం అందించారు తల్లిదండ్రులను కోల్పోయి ఆనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారులు సొంత ఇల్లులేక ఇబ్బందులు పడుతున్నారంటూ సిడబ్ల్యూసి, ఐసిడిఎస్ క మిటిల అనుమతి ఇస్తే వారి బాధ్యతలను తీసుకుంటామని చెప్పారు. వారికి నెలకు సరిపోనే నిత్యావసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు అందజేశారు. ఆనాథలను ఆదుకున్న చార్లెట్ చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్‌రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ ప్రధాన కార్యదర్శి జాటోతు శేఖర్, బోనగిరి లింగయ్య, నకిరేకంటి సైమన్, పిట్టల సామేలు, బొడ్డు వీరస్వామి, పంతం యాకయ్య పాల్గొన్నారు.



## ప్రతిపక్షాలపై కక్ష సాధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, ప్రతిపక్షం పై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతుందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు తప్ప మిగిలిన ఏ పథకాలను అమలు చేయలేకపోతుందన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేయగా,సమయానుకూలంగా లబ్ధిదారులకు అందడం లేదని,బియ్యంలో నాణ్యత లోపం ఉందని వారన్నారు.ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని,అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదని,రాజీ యువ వికాస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు 16 లక్షల ఇరవై వేలు రావడంతో ఎంపిక చేయడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాస ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కోల సత్తయ్య,మల్లేశం గౌడ్, సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి , ప్రతికంఠం శంతన్ రాజు, గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లల్ని అంగన్‌వాడీలో చేర్పించండి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** అంగన్వాడీ కేంద్రాలలోనే చిన్నారులను చేర్పించి అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలని వర్టూర్ అంగన్ వాడి టీచర్లు సుజాత, పద్మలు అన్నారు. వారు వర్టూర్ అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడి పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు పోషక ఆహారాలు అందిస్తూ పూర్వ ప్రాథమిక విద్య అభ్యసింప చేస్తామని తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు అంగన్వాడి కేంద్రాలను ప్రజలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ధనమ్మ, ఆశా కార్యకర్త సూదగాని పద్మ, అంగన్వాడి ఆయా మోటె మంజుల, తల్లులు పాల్గొన్నారు.





## బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులకు అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో నూతన విద్యా సంవత్సరం 2025/26 ప్రారంభం అయినందున స్కూల్ యాజమాన్యం నూతనంగా స్కూల్ లో చేరే చిన్నారులకు యాదగిరిగుట్ట వేదపండితులు సతీశ్ రాజు చే అక్షరాభ్యాసం, ముస్లిం మతగురువు మక్సూద్ అలీచే ముస్లీం విద్యార్థులకు దువా ఇప్పంచటం జరిగిందని పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు క్రమశిక్షణ పై దృష్టి కేంద్రీకస్తున్నామని తెలిపారు. విద్యార్థులు స్వాగత వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ యంపిపీ ప్రతికంఠం హేమలత రాజు, ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, ఉపాధ్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణ, లావణ్య, విజయ, నాగరాణి, మెహరాజ్, నాగలక్ష్మి , అశ్విని, గౌతమి, భవాని, మౌనిక, అలివేణి, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నోట్‌పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. తాటికల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పుట్ట సంతోషి ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, జానయ్య పాల్గొన్నారు.
పెద్దలు పనికి పిల్లలు బడికి

## కంప్యూటర్ ల్యాబ్ తక్షణమే మంజూరు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పోచంపల్లి పర్యటనలో నేత కార్మికుల ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక వెంకటేశ్వర్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని వినతి సమర్పించిన దరిముల స్పందించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రభుత్వ కాలేజీకి కంప్యూటర్ ల్యాబ్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణ ప్రజల తరపున కాలేజీ యాజమాన్యం విద్యార్థుల తరపున గవర్నర్కు కృతజ్ఞతలు ధన్యవాదాలు మండల వ్యాప్తంగా ఉనా విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని తెలుసుకునేందుకు కంప్యూటర్ విద్య ద్వారా ల్యాబ్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## ఎనిమిదో వార్డులో బోర్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి నియోజకవర్గ మున్సిపల్ భువనగిరి ఎమ్మెల్యే సహకారంతో బిఆర్ ఎస్ నేత, మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి దాతృత్వాన్ని చాటారు. నెలల తరబడిగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను మున్సిపల్ నిధులతో తాగు నీటి బోరు వేయించి పరిష్కరించారు. నీరు పుష్కలంగా పడడంతో వార్డు ప్రజలు ఇక నీటి సమస్య తీరిందం టూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పచ్చళ్ల జగన్, శ్రీలత కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, కూర సిద్ధు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 420 కిలోల నల్లబెల్లం, 100కేజీల పటిక పట్టివేత



**ప్రజాపక్షం/డిండి;** గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు నల్లబెల్లం, పటికను తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు డిండి చౌరస్తాలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో ఏపి 22 ఎక్స్ 3130 గల ఆటోలో నాటుసారాకు వినియోగించే 420 కిలోల నల్లబెల్లం, 100 కిలోల పటికను పట్టుకొని ఉప్పునూతల గ్రామం, సిబి తండాకు చెందిన ఆటో డ్రైవర్ సభావత్ సురేందర్ పై కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.

## పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** వేసవి సెలవుల అనంతరం గురువారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పునఃప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేసినట్లు ఎంఈఓ సురేష్ రెడ్డి తెలిపారు. తొలి రోజు మహాదేవపూర్, లక్ష్మీ దేవి గూడెం, పెద్ద పలుగు తండా గ్రామాల్లో విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బీబీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ప్రేమ, జ్యోతి తొలి రోజు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.



# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం





**ప్రజాపక్షం/చండూరు:** భూ సమస్యలు పరిష్కరించేదుంకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు తహసీల్దార్ కిరణ్మయి అన్నారు. రెవిన్యూ సదస్సులో భాగంగా గురువారం మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళి, జూనియర్ అసిస్టెంట్ లింగస్వామి , రెవిన్యూ సిబ్బంది , గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి ,రైతులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భూ సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నందనం, చందుపట్ల గ్రామంలో భూభారతి చట్టంపై అవగాహన కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వ భూములను పట్టా భూములకు సంబంధించి వివరాలను రైతులకు తెలియజేశారు. నందనం గ్రామంలో ప్రజల నుంచి 23 దరఖాస్తు వచ్చినట్లు, చందుపట్ల గ్రామంలో 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్, ఆర్ఐ సైదా, ఆర్ఐ బలరాం, సీనియర్ అసిస్టెంట్ లోకేందర్ రెడ్డి, సిబ్బంది పాండు, రైతులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో బడిబాట



**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి జినుకల శ్యామ్ సుందర్ రామన్నపేట పరిధిలో ప్రభుత్వ బాలుర , బాలికల వసతి గృహములలో అడ్మిషన్స్ నిమిత్తం హాస్టల్ బాట కార్యక్రమమును ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వెల్లంకి, సిరిపురం గ్రామాలలోని ఎస్సీ , బీసీ కాలనీలోని పిల్లలు , వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వసతి గృహములలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులతో చెప్పారు. వసతి గృహములలో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని, ఇందులో చేరిన విద్యార్థిని విద్యార్థులకు (4) జతల స్కూల్ యూనిఫామ్స్, బెడ్ షీట్, కార్పెట్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్, ప్లేటు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, స్కూల్ షూస్ తదితరములు ఉచితముగా అందించబడుతుందని, పౌష్టికరమైన ఆహారము అనగా రాగి జావ, అరటిపండు, కూరగాయలు, గుడ్లు, చికెన్, మటన్ ఇవ్వబడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి, రామన్నపేట మరియు సంబంధిత గ్రామ పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ బాయ్స్ హాస్టల్ రామన్నపేటను సందర్శించారు.

# ప్రపంచ దేశాలు మోదీ వైపు




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని మాజీ శాసనసభ్యుడు పి.ధర్మారావు అన్నారు. భువనగిరిలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో ఆవాహన కల్పిస్తూ మోదీ నినాదాలను గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కన్వీనర్లు పట్నం కపిల్, ఆలే చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్, గుంట్ల సత్యం, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపి ఈటల రాజేందర్‌ను సన్మానించిన నరేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/చండూరు:** బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌ను బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి నరేందర్ రెడ్డి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పిల్లి రామరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలోయువకుడు మృతి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి పట్టణ శివారులో జాతీయ రహదారి 65 పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని మిర్యాలగూడకు చెందిన యస్కె అమీర్, తన స్నేహితుడు యస్‌డి షోయబ్‌తో కలిసి హైదరాబాదు నుండి మిర్యాలగూడకు టిజి 05ఏ 8037 నెంబర్‌గల స్కూటిపై నార్కట్‌పల్లి పట్టణ శివారులోని త్రిపుర హోటల్ వద్దకు రాగానే నిజామాబాద్ నుండి భద్రాచలం వెళ్లుతున్న టియస్ 16జెడ్ 0255 నెంబర్ గల ఆర్‌టిసి బస్సు డ్రైవర్ స్కూటీకి టక్కరి ఇవ్వడంతో స్కూటీపై ప్రయాణీస్తున్న యస్‌కె అమీర్ బస్సు వెనుక టైర్ కింద పడి అక్కడిక్కడే మరణించినట్లు పోలీసులు తెలిపారు.స్కూటీ పై ఉన్న మరో వ్యక్తి సోయాబ్‌కు ఎలాంటి గాయాలు కాలేదని వివరించారు. మృతుని బాబాయి మహమ్మద్ రఫీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు సాధన ఉద్యమానికి తరలిరావాలి

**ప్రజాపక్షం/నల్లగొండ:** వేలాది అమరుల త్యాగఫలం లక్షలాది ఉద్యమకారుల పోరాటం ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరములు పూర్తి అయినప్పటికీ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకపోవడం విచారకరమని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి,జేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి విలేకరులతో మాట్లాడుతూ ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారుల గౌరవాన్ని కాపాడు తామని స్పష్టమైన హామీ ఇచ్చినది హామీ ప్రకారము తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డు ఇచ్చి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము వెంటనే మంజూరు చెయ్యాలని డిమాండ్ తోఈనెల13 శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రము సమర్పించుటకు రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొరారు.

## పాఠశాలలు పునఃప్రారంభం



**ప్రజాపక్షం/మునగాల:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేసవి సెలవుల అనంతరం తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల నేడు పండుగ వాతావరణంలో పునఃప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల ఏఏపిసి చైర్మన్ జెల్లా శీరిష, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్దులు నూతన ఉత్సాహంతో పాఠశాలలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో ఇంటర్ విద్యా ఫలితాలలో రాష్ట్రంలో 194 పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలవడం, ఎస్ఎస్‌సిలో నూరుశాతం ఫలితాలు సాధించడం, 8మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిఫ్ సంపాదించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిఎస్‌గౌడ్ పాల్గొన్నారు.

## కలర్ పెన్సిల్స్ పంపిణీ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** వికలాంగ విద్యార్థుల భవిత కేంద్రంలో విద్యార్థులకు కలర్ పెన్సిల్ లను మండల స్పెషల్ ఆఫీసర్ చరిత రెడ్డి పంపిణి చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిపియస్ లోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవిత కేంద్రంలోని విద్యార్థులతో అధికారులు కాసేపు గడిపి వారితో ముచ్చటించారు. వారిలో మనోధైర్యన్ని నింపేందుకు వారితో కాసేపు గడిపి ఆట, పాటలాడారు. అనంతరం వారికి ఉపయోగపడే కలర్ పెన్సిల్స్ , పెట్ బోర్డులను అందించారు. ఈ కార్యక్రమములో ఎంపిడివో ఉమేష్ కుమార్, ఐఈఆర్‌పియస్, యంయస్ఓ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు వారికే ఇవ్వాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మండల కేంద్రమైన రఘునాథపాలెం సర్వే నెం. 218 నందు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను బై బ్యాక్ తీసుకోవాలన్న నిర్ణయాన్ని విరమించుకుని వారికే ఇండ్ల స్థలాలు కేటాయించాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలను బై బ్యాక్ తీసుకోవాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బాధితుల తరుపున అఖిల పక్షం నాయకులు గురువారం రౌండ్ టేండ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రఘునాథపాలెం సర్వే నెం. 218 నందు 2009లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇండ్ల పట్టాలు ఇచ్చారని తర్వాత 2018లో తెలంగాణ ప్రభుత్వం అప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ పట్టాలను మార్చి తెలంగాణ ప్రభుత్వం పేరుతో 725 మందికి ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున ఇండ్ల స్థలాలను కేటాయించి పట్టాలు ఇచ్చిందన్నారు. ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా పట్టాలు ఇచ్చిన వెంటనే పలువురు బేస్‌మెంట్లు నిర్మించుకున్నారని నాయకులు తెలిపారు. ఇటీవల నాగపూర్ అమరావతి నేషనల్ హైవే ఈ ప్లాట్ల మధ్య నుంచి వెళ్తుందని అధికారులు సర్వే చేశారు. సుమారు 261 ప్లాట్ల మీదుగా జాతీయ రహదారి పోతుందని సర్వే నిర్వహించారు. ప్లాట్లు పోతున్న బాధితులు మంత్రులు, అధికారులను కలిసి తమ సమస్యను వివరించారు. ఆ సమయంలో అధికారులు తగిన న్యాయం చేస్తామని ప్లాట్లు కోల్పోతున్న వారికి వేరే ప్రాంతంలో స్థలం లేదా పరిహారం అందిస్తామని తెలిపారు. ఓ వైపు జాతీయ రహదారితో పలువురు ప్లాట్లు కోల్పోతుంటే ఇప్పుడు మరల యంగ్ ఇండియా స్కూల్ పేరుతో 30 ఎకరాల స్థలం అవసరం కాగా సర్వే నెం. 218లోనే మిగిలిన ప్లాట్‌లోని స్థలాలను కేటాయించడం శోచనీయమన్నారు. అక్కడ ఎవరికి ప్లాట్లు లేవంటూ ప్రభుత్వమే ఇచ్చిన పట్టాలను బై బ్యాక్ తీసుకుందని అధికారులు అంటున్నారని తెలిపారు. గతంలో పట్టాలు ఇచ్చిన వారందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన ప్రాంతంలోనే స్థలాలు చూపించాలని లేదా ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని లేని పక్షంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో బాధితుల పక్షాన ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నున్నా నాగేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల నాగరాజు, ఉపేందర్, సాహు, వై. విక్రం, ఆవుల మంగతాయి, రాంబాబు, నవీన్‌రెడ్డి, విజయ్, ఉపేందర్, మనోహర్, శ్రీధర్, శ్రీను, ప్రసాద్, గోపాలరావు, ప్రవీణ్, షకీనా తదితరులు పాల్గొన్నారు.

# మోగిన బడి గంట

**-పాఠశాలలు పున : ప్రారంభం**
**-ప్రభుత్వ పాఠశాలల్లో 48 శాతం హాజరు నమోదు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బడి గంట మోగింది. ఈ ఏడాది ఏప్రిల్ 23తో విద్యా సంవత్సరం ముగియడంతో వేసవి సెలవులు ప్రకటించారు. సుమారు 50 రోజుల తర్వాత మరల గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం మండలం, పువ్వాడ నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో తొలి రోజే విద్యార్థులకు పాఠ్య, నోటుపుస్తకాలు, ఒక జత ఏకరూప దుస్తువులను అందజేశారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం నిర్వహించడంతో పలు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు 54,225 మంది విద్యార్థులకు గాను తొలి రోజు 26,033 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలి రోజు 48 శాతం హాజరు నమోదైంది. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం ఉపాధ్యాయులు 5,020 మంది ఉండగా 49 మంది సెలవులు తీసుకోగా మరో ముగ్గురు ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. మిగిలిన వారు విధుల్లో పాల్గొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఒక్క రోజే ఒకటవ తరగతిలో 366 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందగా, రెండవ తరగతి నుంచి పదవ తరగతి వరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 249 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, సంచులు, షూ, యూనిఫాం సమకూర్చే పనిలో తల్లిదండ్రులు నిమగ్నమయ్యారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో రోడ్లపై స్కూల్ బస్సులు దర్శన మిచ్చాయి. విద్యార్థుల రాకతో పాఠశాలల్లో సందడి నెలకొంది. పలు ప్రభుత్వ పాఠశాలలను మామిడి తోరణాలు, పూలు, రంగులు వేసి అందంగా ముస్తాబు చేసి విద్యార్థులకు స్వాగతం పలికారు.

# పత్తి రైతులు తొందరపడి విత్తనాలు విత్తొద్దు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలోని రైతాంగంకు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య పేర్కొన్నారు. మండలం లోని రామచంద్రాపురం, పైనంపల్లి, నాచేపల్లి, అప్పలనరసింహాపురంలో సొసైటీలను, మంగాపురంతండాలో ఎరువుల దుకాణం ను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ ను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు. జిల్లాలోని రైతులకు జూన్ మాస కు సంబంధించిన ఎరువులు 25 వేల మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 6.10 లక్షల ఎకరాలు సాగు లక్ష్యం ఖరారు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఫర్టిలైజర్స్ డీలర్ ధీరావత్ రాధాకృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలు ఉంటే ఇలానే ఉంచుతారా..?

**-కంపు కొడుతున్న పాఠశాల.... ఉపాధ్యాయులను నిలదీసిన పేరెంట్స్**




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఒక పక్క విద్యార్థులు ప్రవేట్ పాఠశాల బాట పడుతుంటే, ఎలాగైన ప్రభుత్వ బడులను బ్రతికించుకోవాలని, వివిధ పథకాలతో ప్రచారం చేస్తున్న పాఠశాలల ఉపాధ్యాయులు, కానీ ఇక్కడి ఉపాధ్యాయుల తీరు తో వచ్చిన విద్యార్థులను వెంట తీసుకుని వెళ్తున్నారు. కనీసం తొలి రోజు పాఠశాల ను బాగు చేసుకోవటం రాకపోవటంతో తల్లిదండ్రులు నిలదీశారు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం జిల్లా పరిషత్ పాఠశాల గురువారం ప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయుల తీరు పై తల్లిదండ్రులు మండిపడ్డారు. పాఠశాల పరిశుభ్రత పూర్తిగామాయమైంది. మరుగుదొడ్లు, టాయిలెట్స్ కంపు కొడుతున్నాయి. ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంది. విద్యార్థులకు ఇవ్వాల్సిన ప్లేట్స్ మరుగుదొడ్డి వద్ద పడేశారు. గ్రామానికి చెందిన నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ తీగ రమణయ్య తో పాటు మరి కొంత మంది వారి పిల్లలను బడిలో చేర్పించేందుకు వెళ్లారు. కానీ అక్కడ పారిశుద్ధం ను చూసి ఖంగుతిన్నారు. మీ పిల్లలు పాఠశాలలో ఉంటే ఇలానే ఉంచుతారా అని నిలదీశారు. టాయిలెట్స్ వైపు చూడకుండానే దుర్గందం వెదజల్లుతుంది. ముక్కు మూసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుల తీరు పైజిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేరెంట్స్ తీగ రమణయ్య తెలిపారు. ఈ విషయం పై స్థానిక ప్రధానోపాధ్యాయుడు ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో కడుపులో బేబీ మృతి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గుడిపల్లి మండలం కేశినేనిపల్లి తండాకు చెందిన జటావత్ ఝాన్సీ డెలివరీ కోసం ఈనెల 6న నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ కాగా గురువారం నొప్పులు రావడంతో డాక్టర్లు ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి స్కానింగ్ చేయగా కడుపులో బేబీ చనిపోయినట్టుగా వారు నిర్ధారణ చేయడంతో బంధువులు ఆందోళనకు దిగారు. గత 6 తేదీన డెలివరీ కోసం ఆస్పత్రికి వస్తే స్కానింగ్ చేసిన డాక్టర్లు బేబీ,తల్లి ఇద్దరు బాగానే ఉన్నారని చెప్పి ఇప్పుడు బేబీ చనిపోయిందని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ఇట్టి విషయంపై డాక్టర్లు ముందుగానే కడుపులో బేబీకి ప్రాబ్లం ఉన్నదనీ తమకు చెబితే మరో ప్రైవేట్ హాస్పిటల్‌కు పోయే వాళ్ళం కదా ఎందుకు చెప్పలేదని బంధువులు డాక్టర్లను నిలదీశారు.డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే కడుపులోని బేబీ మరణించిందని

# అధికారులు గ్రామాల్లోకి... ప్రజలు ఆఫీసులకు?




**ప్రజాపక్షం/ఉండవెల్లి:** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చి భూ సమస్యలు పరిష్కరిచేందుకు అధికారులు గ్రామాల్లోకి వెళ్లి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లోని విద్యార్థులు తదితర సమస్యలపై వచ్చిన గ్రామ ప్రజలు సర్టిఫికెట్లు ధ్రువీకరణ పత్రాల కోసం గ్రామాల్లోని ప్రజలు అధికారుల కోసం వేచి చూస్తున్నారు. అధికారులు సాయంత్రం వరకు గ్రామాల్లో సదస్సు నిర్వహించి ఆఫీసుకి ధ్రువీకరణ పత్రాలు వ్రాయడంలో అధికారులకి తలకు మించిన భారంగా తయారైంది. పై చదువుల కోసం విద్యార్థులు తల్లిదండ్రులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న అధికారులు కనికరించకపోవడంతో నిరీక్షించే పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ సదస్సుల ప్రభావం వలన విద్యార్థులకు పాటశాలలు ఉన్నత చదువుల కోసం ధ్రువీకరణ పత్రాల జారీలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆన్‌లైన్ నమోదు చేసుకుని సంబంధిత అధికారుల ద్వారా ధృవీకరణ పత్రాలు తీసుకోవడానికి సమస్యగా ఏర్పడుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. సమస్యలపై గ్రామాల నుంచి ఉదయం 10 గంటల నుంచి ఆఫీస్ కార్యాలయం ముందు అధికారుల కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధాధికారులు చర్యలు తీసుకుని జాపం లేకుండా చూడాలని ఉన్నత అధికారులు కోరుతున్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఆయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కె. పద్మావతి తెలిపారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెవిలియన్ మైదానంలో ఆయూష్ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కె. పద్మావతి, యోగా నిపుణురాలు సంధ్యారాణి తో పెవిలియన్ మైదానంలో నడక సాధకులకు యోగాపై అవగాహన కల్పించారు. అనేక జబ్బులకు పరిష్కార మార్గానికి సంబంధించి ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవచ్చో వివరించారు. నేటి సమాజంలో స్త్రీ, పురుషులు అనే బేధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే యోగా అక్కడే సరైన మార్గమని ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నడక సాధకులు రామనాథం, రాకం శ్యాంబాబు, విజయ్‌కుమార్, మందా వెంకటేశ్వర్లు, మందా సుశీల, చంద్రశేఖర్, వెంకట్, భాస్కర్, రమా శేఖర్, పద్మ, సబిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి కె.రవిబాబు సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో విద్య ను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.